




# గురువాణి




సేకరణ : విజయానంద్ జి


- రమ :- ఏ **సాధన** చేయమంటారు?

  సద్గురు :- '**రమ**'గా ఉండకుండ, '**నేను**'గా ఉండు.

- రవిశాస్త్రి :- ఈ 'నేను' అనే భావనను **అర్థం** చేసుకోవడం ఎలా?

  సద్గురు :- 'నేను' అనేది భావన కాదు; '**రవిశాస్త్రి**' అనేది భావన

- రామకృష్ణ :- ముక్తికి **సిద్ధులు** ఆటంకమా?

  సద్గురు :- నామ రూపాలు లేని 'తాను', నామరూపాలు కలిగిన
  'రామకృష్ణ' గా ఉండడమే **తొలి సిద్ధి**.
  "రామకృష్ణయే" ప్రధాన **ఆటంకం** ముక్తి కి.

- అమర్ :- **సత్యాన్వేషణ** చేస్తున్నాను స్వామి...

  సద్గురు :- సత్యం '**నేను**' గా ఉంది; నేను '**అమర్**'గా ఉంది.
  **ప్రపంచమంతా** అన్వేషిస్తే ఎలా?

- ఓంకార్ :- **త్రినేత్రుడు** అంటే ఏమి?

  సద్గురు :- ఓంకార్ చూసేది **రెండు** నేత్రాలతో.,
  ఓంకార్ **ను** చూసేది **మూడవ** నేత్రంతో.